## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16.07-2018.**

## ఆటోను అజాగ్రత్తగా నడిపి వ్యక్తిని గాయపరిచిన కేసులో నిందితునికి జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.197/2018, సెక్షన్ 337 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, చిట్టినగర్‌కు చెందిన దాసరి ప్రసాద్(23) ది.16.07.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కేదరేశ్వరీ పేటకు చెందిన యల్లమాటి సురేష్ ది.25.04.2018వ తేది రాత్రి 11.45 గంటల సమయంలో తన అక్క కొడుకు అయిన జాషువా విక్టర్ కుమార్‌తో కలసి ఎపి16బిఎ8662 నెంబరు గల బైకుపై కోటీనగర్ పోలీస్ కాలనీ నుండి కేదరేశ్వర పేట వస్తుండగా రాత్రి సుమారు 12.20 గంటల సమయంలో ప్రబాస్ కాలేజ్ వద్ద బైకు ఆపి గోడకు ఉన్న పోస్టర్‌ను చదువుతుండగా ఎర్రకట్టవైపునుండి సత్యన్నారాయణపురం వైపు వస్తున్న పై నిందితుడు తన ఆటోను అజాగ్రత్తగా నడిపి యల్లమాటి సురేష్ అక్క కొడుకు అయిన జాషువా కుడికాలుకు గాయం అవడానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.16.07.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మేజిస్ట్రేట్ శ్రీమతి సరస్వతి గారు నిందితునకు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---